

డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

- డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల

మదనాపురం, అక్టోబర్ 3 : ఇల్లు కట్టుకోవాలనే నిరుపేదల కల సాకారమైన వేల చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 136 డబుల్ బెడ్రూంఇండ్లను ప్రారంభించనున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంలోనే 136 కుటుంబాలలో నేటితో వెలుగులు నిండనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14సీట్లలో బీఆర్‌ఎస్ పార్టీయే విజయకేతనం ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. పాలమూరు అభివృద్ధికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒరగబెట్టిందేమి ఏమిలేదని ఎద్దేవా చేశారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇస్తారు కాని, తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు ఎందుకు జాతీయ హోదా ఇవ్వరో చెప్పాలన్నారు. ప్రజలు చాలా తెలివైన వారు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గమనిస్తున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్‌ఎస్ పార్టీయే అని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## సభా వేదికను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

కొత్తకోట, అక్టోబర్ 3 : పట్టణంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు బుధవారం వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ, బహిరంగ సభ నిర్వహించ నున్న నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ తిరుపతిరావు సభా స్థలిని పరిశీలించారు. సభా ప్రాంగణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, అయ్యన్న, ఆకుల శ్రీను, బాలకృష్ణ, బాలకృష్ణారెడ్డి, శ్రీనుజీ, వెంకటేశ్వర్‌రెడ్డి, బాల్‌నా రాయణ,భాస్కర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలాభివృద్ధి



శంకరమ్మపేటలో జీపీ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్, అధికారులు

మదనాపురం, అక్టోబర్ 3 : గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని సర్పంచ్ పద్మమ్మ తెలిపారు. మండలంలోని శంకరమ్మపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని మంగళవారం అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తండాలు, చిన్న గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో మారుమూల గ్రామాల్లో సైతం ఎంతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో పుష్ప, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ కృష్ణ, సురేశ్‌కుమార్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా క్రీడా పోటీలు

వనపర్తి రూరల్ అక్టోబర్ 3 : క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని , క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ అన్నారు. క్రీడా పోటీలను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. క్రీడా పోటీల్లో 12 పాఠశాలల విద్యార్థులు పాల్గొనారని తెలిపారు. అండర్-14,19 విభాగంలో కబడ్డీ, టెన్నీకాయిట్, కారమ్స్, పరుగు పందెం, లాంగ్‌జంప్, షాట్‌పుట్ తదితర పోటీలు జరుగుతున్నాయన్నారు.

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి రూరల్, అక్టోబర్ 3 : గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాజపేట సమీపంలో ఉన్న పెద్దతండాలో బీటీరోడ్డు నిర్మాణానికి మంగళవారం మంత్రి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో మారుముల గ్రామాల్లో సైతం అభివృద్ధి జరుగుతున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేన్నారు. అలాగే కడుకుంట్ల ,పెద్దగూడెం, పెద్ద తండా, చిమనగుంటపల్లి, అంకూరు, వెంకటాపురం తదితర గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, హెల్త్ సబ్‌సెంటర్, పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో గోదాం, సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాములు, కురుమూర్తి యాదవ్, ఎత్తం రవి, సక్రూ నాయక్, సుదర్శన్ రెడ్డి, నర్యానాయక్, రేవతి, ఈడీ దానయ్య, రాజు పాల్గొన్నారు.

### భాగ్యనగర్ పోస్ట్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

వనపర్తి,అక్టోబర్ 3 : మంత్రి నిరంజన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన భాగ్యనగర్ పోస్ట్ ప్రత్యేక సంచికను క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కవులు మాట్లాడుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి రాజకీయ బాటలో నూతన ఒరవడిని తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో భాగ్యనగర్ పోస్ట్ మేనేజింగ్ ఎడిటర్ మాల్యాల వీరరాఘవరెడ్డి, వనపర్తి సాహితీ వేదిక అధ్యక్షుడు డాక్టర్ వీరయ్య, ప్రముఖ కవులు కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, వనపట్ల సుబ్బయ్య, చింతలపల్లి భాస్కర్‌రావు, నారాయణరెడ్డి, ఉప్పరి తిరుమలేశ్, కవి గాయకులు గడ్డంపల్లి భూపాల్‌రెడ్డి, రాంరెడ్డి , నిర్వాహకులు భైరోజ్ చంద్రశేఖర్ తదితర ప్రముఖ కవులు పాల్గొన్నారు.



పెద్దతండాలో బీటీరోడ్డు నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## మాక్ ఎన్నికల ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపిక

వనపర్తి టౌన్, అక్టోబర్ 3: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన మాక్ ఎన్నికల ప్రదర్శన కిట్టు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌కుమార్ తెలిపారు. ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికకావడంతో కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం విద్యార్థినులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రదర్శన ప్రథమ బహుమతి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్‌ప్రసాద్, అధ్యాపకులు దామోదర్ రెడ్డి, వెంకటయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న కలెక్టర్

## ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలివెళ్లిన ముదిరాజులు

వనపర్తి, అక్టోబర్ 3 : జిల్లాకేంద్రంలోని బీఆర్‌ఎస్ కా ర్యాలయంలో వనపర్తి నియోజకవర్గ ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఆత్మీయ సమ్మేళనానికి గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని ముదిరాజ్‌లు భారీగా తరలివెళ్లారు. ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన వారిలో మత్స్యకా రుల సంఘం జిల్లా డైరెక్టర్లు బొల్లెద్దుల బాలరాజు, తెప్ప కాశన్న, ఏదుల గ్రామ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు హుస్సేన్, రేవల్లి మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కాళ్ల కురుమయ్య, నాగర్‌కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేశ్ నాయకులు సాయిబాబా, రాములు, చంద్రయ్య, నర్సిం హ, బక్కన్న, వెంకటయ్య, బుచ్చిదాసు, రాములు, తిరుపతయ్య, కృష్ణ, బాలయ్య తదితరులు ఉన్నారు.



గోపాల్‌పేట నుంచి ఆత్మీయ సమ్మేళనానికి తరలుతున్న ముదిరాజ్‌లు

### నేడు మండలంలో మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

పాన్‌గల్, అక్టోబర్ 3 : మండలంలోని కిష్టాపూర్‌గ్రామ సమీపంలో నిర్మించనున్న రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులకు భూమిపూజ చే సేందుకు బుధవారం ఉదయం 10గంటలకు వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మండలానికి రానున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రాముయాదవ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం రూ.70కోట్లు నిధులు మంజూరు చేసిందని, ఈప్రాజెక్టు నిర్మాణంతో రెండు మండలాల సాగునీటి సమస్య తీరనుందని తెలిపారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరా రు.

### రిజర్వాయర్ భూమిపూజ పనులు పరిశీలన

పాన్‌గల్,అక్టోబర్ 3 : మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో చేపడుతున్న రామన్నగట్టు రిజర్వాయర్ భూమిపూజ పనులు మంగళవారం ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు వీరసాగర్, ఉపసర్పంచ్ నాగరాజు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మండలానికి వచ్చి రామన్నగట్టు రిజర్వాయర్ భూమిపూజ చేస్తారని తెలిపారు.

### టెట్‌తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 3 : టెట్ అర్హతతో సంబంధం లేకుండా పదో న్నతులు కల్పించాలని సీనియార్టి ఉపాధ్యాయులు మంగళవారం డీఈవో నరహరిని కోరారు. మంగళవారం రాత్రి సీనియార్టి ఉపాధ్యాయులు డీఈవోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 తర్వాత వెలువడిన టెట్ నోటిఫికేషన్‌లో అంతకన్నా ముందు ఎస్జీటీ అభ్యర్థులకు ఎలాంటి టెట్ అవసరం లేదని పేర్కొన్నట్లు వారు చెప్పారు. విషయం తెలియకుండానే కోర్టును ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు వచ్చేలా కొందరు యత్నించారన్నారు. సీనియార్టి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, ఎల్‌ఎఫ్ఎల్ హెచ్‌ఎంలుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జితేందర్, బక్కన్న, మద్దిలేటి, కరుణాకర్, శ్రీనివాస్‌లు, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్ ఉన్నారు.



రవికి ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్య స్నేహితులు

## మానవత్వం చాటుకున్న బాల్య స్నేహితులు

వీపనగండ్ల, అక్టోబర్ 3 : మండలకేంద్రానికి చెందిన కొట్టం రవి కిడ్నీల సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బాల్య స్నేహితులు ఆర్థికసాయం అందజేశారు. బాధితుల కథనం ప్రకారం రవితోపాటు 2003 ఏడాదిలో పదో తరగతి చదువుకున్న స్నేహితులందరూ రవి అనారోగ్య విషయం తెలుసుకొని రూ.30 వేలు జమచేసి అతనికి ఇచ్చి ధైర్యం కల్పించా రు. కార్యక్రమంలో తిరుపతి, సత్యనారాయణ, భాస్కర్, శ్రీకాంత్, విజయ్ కుమార్, మీసేవా తిరుపతి పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల హల్‌చల్

వనపర్తి టౌన్, అక్టోబర్ 3: జిల్లాకేంద్రంలోని 9వ వార్డు భగీరథ కాలనీలో మంగళవారం తెల్లవారు జామున దొంగలు బీభత్సం సృష్టించారు. భగీరథ కాలనీ రోడ్డు నెంబర్ 6లో నివాసం ఉంటున్న ఓ ఇంటి యాజమాని రెండు రోజుల కిందట కుటుంబసభ్యులతో కలిసి ఊరు వెళ్లినట్లు కాలనీవాసులు తెలిపారు. ఒంటి గంట సమయంలో దొంగలు రావడంతో పక్కింట్లో ఉన్న కుక్క మొరిగింది. దీంతో పక్కింటి యజమాని లేచి బయటికి వచ్చాడు. చుట్టు ఉన్న కాలనీవాసులను ఫోన్ ద్వారా అప్రమత్తం చేసి బయటికి పిలిచారు. అప్పటికే ఇంటి వెనకాల ఉన్న డోర్‌ను పగులకొట్టి ఇంట్లోకి చొరబడి కబోడ్‌లో ఉన్న వస్తువులను దొంగలు చిందరవందర చేశారు. కాలనీవాసులు అప్రమత్తం కావడంతో ఇంటి వెనుకభాగం నుంచి దూకి పారిపోయారన్నారు. బీట్ కానిస్టేబుల్‌కు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించారని తెలిపారు. ఇంటి యజమానికి సమాచారం ఇవ్వడంతో ఇంటికి వచ్చి చూడగా కాలనీవాసుల అప్రమత్తంతో ఇంట్లో ఎలాంటి వస్తువులు దొంగతనం కాలేదని, దొంగలు ఇనుప వస్తువులను అక్కడే వదిలి వెళ్లారని కాలనీవాసులు తెలిపారు.



తలుపులను పగులగొట్టిన దృశ్యం

## అర్హులందరికీ పింఛన్లు అందజేయాలి

అమరచింత, అక్టోబర్ 3 : పీఎఫ్‌తో సంబంధం లేకుండా అర్హులైన బీడీ కార్మికులందరికీ ఆసరా పింఛన్లు అందజేయాలని ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియాన్ జిల్లా అధ్యక్షుడు సామేల్, కార్యదర్శి రాజు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వారు పట్టణంలోని మార్క్స్ భవనం నుంచి బీడీ కార్మికులతో ర్యాలీగా వెళ్లి తాసీల్దార్ షేక్‌చాంద్‌పాషాకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం నాయకులు కురుమన్న, ప్రేమరత్నం, పెద్దఎత్తున మహిళా బీడీ కార్మికులు ఉన్నారు.